31FOCUS TAB1_1st khammam.qxd 9/6/2025 4:01 AM Page 1

www.netifocusnews.com

నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

తెలంగాణ జిల్లాలు

శనివారం 6, సెప్టెంబర్ 2025 | పేజీలు 4



# తగ్గని ఆదరణ

- భాజా భజంత్రీలతో ఘన స్వాగతం పలికిన వినాయక మండప నిర్వాహకులు
- సింప్లిసిటీ ఎమ్మెల్యేగా ప్రజల్లో గుర్తింపు
- ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు పట్టు వస్త్రాలతో గృహ ప్రవేశాలు
- నేడు మంగంపల్లిలో మంత్రి పొంగులేటి చేత గృహప్రవేశాలు చేయించనున్న ఎమ్మెల్యే
- ఎమ్మెల్యే వ్యూహానికి ప్రతిపక్షాలు మౌనం దాల్చిన వైనం

## ఎంఎల్ఏ మేఘారెడ్డికి

*వనపర్తి ప్రతినిధి, (నేటి ఫోకస్‌న్యూస్ /జి.శ్రీనివాస యాదవ్ జగత్‌పల్లి):*

సింప్లిసిటీ ఎమ్మెల్యేగా తనదైన ముద్ర వేసుకున్న ఎమ్మెల్యే మేఘారెడ్డికి ప్రజాధరణ ఏమాత్రం తగ్గడం లేదు. రాజకీయాల్లో అరంగేట్రం చేసి ప్రజాప్రతినిధులుగా ఎన్నికైన నాయకులకు కొంతకాలం తర్వాత ప్రజల్లో ఆదరణ తగ్గడం, గెలుపు ఓటములను చవిచూడడం సహజంగా కనిపిస్తుంటది. కానీ వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి సింప్లిసిటీ, సాదాసీదా వ్యవహార శైలి ప్రజలను ఎంతో ఆకర్షిస్తోంది. ఎమ్మెల్యే అయితే దాంబికం ప్రదర్శించడం, అధికార దర్పం కొనసాగించడం, అహం భావంతో విర్రవీగే లక్షణాలు ప్రజాప్రతినిధుల్లో పెరిగిపోయి ప్రజల్లో ఆదరణ కోల్పోతుంటారు. కానీ ఇలాంటి లక్షణాలకు ఆమడ దూరంలో ఉండటంతో ఎమ్మెల్యే మేఘారెడ్డికి ప్రజాక్షేత్రంలో ఏమాత్రం ఆదరణ తగ్గడం లేదు. ఎంపీపీగా రాజకీయాల్లో నుండి ఎమ్మెల్యే స్థాయి అభ్యర్థి వరకు వచ్చి ప్రజాప్రతినిధిగా ఎన్నికై రెండు ఏళ్ళు కావస్తున్న ప్రజల్లో ఆదరణ మాత్రం రోజురోజుకు పెరుగుతూనే ఉంది. గణనాథుడి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గురువారం రాత్రి పలు వినాయక మండపాలను దర్శించేందుకు వెళ్లిన ఎమ్మెల్యే మేఘారెడ్డికి పార్టీలకతీతంగా ఆయా కాలనీవాసుల నుండి, మండపాల నిర్వాహకుల నుండి అనూహ్య స్పందన లభించింది. పూల వర్షం, డప్పు వాయిద్యాలతో ఘన స్వాగతం పలికి ప్రత్యేక పూజలు చేయించారు. రాజకీయ నాయకుల ప్రోద్బలం లేకుండా ప్రజల్లో పెరిగిన ఆదరణ చూసి ఆ పార్టీ నాయకులు, రాజకీయ విశ్లేషకులే నివ్వెర పోతున్నారు. యువతరం, నిరుపేద, మధ్యతరగతి ప్రజలంతా ఎమ్మెల్యే మేఘారెడ్డి వైపు మొగ్గ *మిగతా 2లో..*





## మంగంపల్లికి నేడు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

పెద్దమందడి, (నేటి ఫోకస్‌న్యూస్):

రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నేడు పెద్దమందడి మండలం మంగంపల్లి గ్రామానికి రానున్నట్లు ఎమ్మెల్యే మేఘారెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎమ్మెల్యే తన స్వగ్రామమైన మంగంపల్లిలో ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకున్న లబ్ధిదారుల గృహప్రవేశానికి మంత్రి శ్రీనివాసరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై గృహప్రవేశం చేయనున్నట్లు తెలిపారు. లబ్ధిదారులకు ఎమ్మెల్యే మేఘారెడ్డి సమకూర్చిన నూతన పట్టు వస్త్రాలుమంత్రి చేత ఇప్పించనున్నారు.





## నవ సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం

3

- ముఖ్య అతిథి ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ, కలెక్టర్ బాదావత్ సంతోష్



# ఎమ్మెల్యే మేఘారెడ్డికి తగ్గని ఆదరణ

(మొదటి పేజీ తరువాయి)

చూపుతున్నట్లు ఆయనకు లభిస్తున్న ప్రజాధరణ బట్టి అవగతమవుతున్నట్లు వివిధ పార్టీల నాయకులు భావిస్తున్నారు.



### ప్రజాదరణ దెబ్బకు ప్రతిపక్షాల మౌనం..

ఏదైనా ఓ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ప్రతిపక్షాలు విస్తృతస్థాయిలో ప్రజా సమస్యలపై పోరాడటం, వాటి పరిష్కారానికి చొరవ చూపడం చేస్తుంటారు. కానీ వనపర్తి లో ద్వితీయ శ్రేణి ప్రతిపక్ష నాయకుల నుండి అగ్రశ్రేణి నాయకుల వరకు కాంగ్రెస్ ను ఎండగట్టేందుకు ఎలాంటి ప్రయత్నాలు చేయడం లేదు. ఇందుకు ఎమ్మెల్యే మేఘారెడ్డి పేరుకే అధికార పార్టీలో ఉన్నా ప్రతిపక్ష నాయకుడి తరహా లో ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు అప్పటికప్పుడే పరిస్థితుల ప్రభావాన్ని బట్టి చొరవచూపుతుండడంతో ప్రజల్లోనూ మేఘ రెడ్డి నాయకత్వంపై నమ్మకం బలపడి ప్రజాదరణ పెరిగేందుకు దోహదపడుతోంది. ఈ క్రమంలోనే వ్యూహాత్మకంగా ప్రజలకు చేరువవుతున్న మేఘారెడ్డి వ్యూహానికి ప్రతిపక్షాలు మౌనం దాల్చిన దుస్థితి ఏర్పడింది. ఒక్క మాటలో చెప్పాలంటే ప్రతిపక్ష నాయకులే మేఘారెడ్డికి నేరుగా ఫోన్ ద్వారా, వాట్సాప్ ద్వారా సమస్యలను వివరించి పరిష్కరించుకునేందుకు చొరవచూపుతుండడంతో వనపర్తిలో ప్రజాధరణ కలిగిన ఎమ్మెల్యే దెబ్బకు ప్రతిపక్షాలకు మౌనం తప్పడం లేదు.

### మంగంపల్లిలో మంత్రి పొంగులేటి చేత ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాలు చేయించనున్న ఎమ్మెల్యే..

ఎమ్మెల్యేగా ఎన్నికైనప్పటినుండి ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా రెట్టించిన ఉత్సాహంతో పనిచేస్తున్న మేఘారెడ్డి నేడు తన స్వగ్రామమైన పెద్దమందడి మండలం మంగంపల్లిలో నూతనంగా నిర్మించుకున్న ఇంది రమ్మ ఇండ్లకు రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చేతులమీదుగా గృహప్రవేశం చేయించి ఇండ్ల లబ్ధిదారులకు పట్టు వస్త్రాలు ఇప్పించనున్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వనపర్తి నియోజకవర్గానికి వస్తున్నా రనే ప్రచారం విస్తృతంగా జరగడంతో వనపర్తి జిల్లా కేంద్రం తో పాటు పెద్దమందడి మండలం అలాగే తన స్వగ్రామం మంగంపల్లిలో పండగ వాతావరణం సంతరించుకుంది.







# గురువులారా.. నమోస్తుతే

## అట్లూరి రచించిన 'గురుభ్యోనమ:' పుస్తకావిష్కరణ చేసిన ప్రియదర్శిని మహిళా కళాశాల విద్యార్థినులు

- గురువుల హృదయ స్పందనే 'గురుభ్యోనమ:'
- కళాశాల ఛైర్మన్ కాటేపల్లి నవీన్ బాబు



ఖమ్మంరూరల్, (నేటి ఫోకస్ న్యూస్) –సెప్టెంబర్ 5:

ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా ప్రముఖ కవి, రచయిత, వ్యక్తిత్వ వికాస నిపుణుడు అట్లూరి వెంకటరమణ రచించిన "గురుభ్యోనమః" పుస్తకా విష్కరణ చేసిన ప్రియదర్శిని మహిళా ఇంజనీ రింగ్ కళాశాల విద్యార్థినులు. ఉచ్ఛ్వాస నిశ్వాసా లు శిష్యుల అభివృద్ధి కోసమే అన్నట్లుగా తపిస్తున్న గురువుల హృదయ స్పందన ఈ పుస్తకమని కళా శాల ఛైర్మన్ డాక్టర్ కాటేపల్లి నవీన్ బాబు అన్నా రు. ఎంతో పవిత్రమైన ఉపాధ్యాయ వృత్తిలో ఉన్న ఆత్మ సంతృప్తి ఇంకా ఏ వృత్తిలోనూ ఉండదని ఈ సందర్భంగా పేర్కొన్నారు. తరగతి గదే తమ దేవా లయంగా భావించి చదువుల తల్లికి నిత్యార్చన చేస్తున్న గురువుల స్థానం ప్రశ్నార్థకమవుతున్న వేళ బాధాతప్త హృదయ వేదనతో రాసిన పుస్తకంగా భావిస్తున్నానని స్వయంగా అధ్యాపకుడైన అట్లూరి వెంకటరమణ తన సుదీర్ఘ ప్రస్థానంలోని ప్రతి అడుగును విశదీకరించారని అన్నారు. విద్యార్థుల వ్యక్తిత్వ వికాస గమనంలో వస్తున్న మార్పులు రేప టి సమాజ సమతౌల్యతను దెబ్బతీస్తా యనే ఆలోచన విషాదాన్ని కలిగిస్తోందని ఉపాధ్యా య విద్యార్థుల మధ్య సమున్నతంగా ప్రకాశించా ల్సిన జ్ఞాన ప్రసారం ఒడిదుడుకులకు లోనవుతోం దనే బాధా వీచిక ఈ పుస్తకం మీ ముందుకు తీసు కురావటానికి ప్రధాన కారణమని, యుగయుగాలు గా విజ్ఞాన సంపద వారసత్వ సంపదగా తరం నుండి తరానికి సంక్రమిస్తున్న తరుణంలో ఎవరికి వారే యమునా తీరే అన్నట్లుగా నడుస్తున్న వేళ మీ మీ ఆలోచనలను స్థిరత్వం వైపు నడిపించే ప్రయ త్నమే ఈ పుస్తక రచనకు ప్రధాన కారణమని రచ యిత అన్నారు. కాలం మారింది.. సాంకేతికత తీ వ్రంగా జీవితాలను ప్రభావితం చేస్తున్న వేళ మని షిని మనిషిగా గుర్తించలేని గుడ్డితనం.. మానవీయ త లోపించిన మనుషుల అటవికతలపై ఒక యు ద్ధమే ఈ పుస్తకమని విద్యార్థినులు పేర్కొన్నారు. నే ను, నాది, నా కోసం, నా వల్ల, నా కొరకు అనే స్వార్థ సంకుచిత బంధనాల నుండి మన అనే సా ర్వజనీన భావనకు తీసుకు వెళ్ళేది చదువు.. ఆ అక్షరాన్ని విశ్వ వ్యాప్త తేజోమయ రూపాలుగా వి ద్యార్థులను తీర్చిదిద్దుతున్న గురువులకు ఈ పు స్తకం వినమ్రంగా అంకితం చేస్తున్నానని అట్లూరి పేర్కొన్నారు. "మరణానంతరం కూడా శిష్యుల హృ దయాలలో చిరంజీవిగా జీవించే అపూర్వ దృశ్య కావ్యం గురువు చేతనే".. తన అక్షర యజ్ఞ ఫలాన్ని అమృత తుల్యం చేసి,ఎంతో ప్రేమతో ఆవిష్కరిం చిన శిష్యబృందాలకు ఆశీస్సులు అందించారు.





# ఖైరతాబాద్ బడా గణేశ్‌ను దర్శించుకున్న సీఎం రేవంత్‌రెడ్డి

హైదరాబాద్, సెప్టెంబర్ 5–(నేటి ఫోకస్‌న్యూస్):

ఖైరతాబాద్ శ్రీ విశ్వశాంతి మహా గణపతి మహదేవుడిని దర్శించుకుని ముఖ్యమంత్రి ఎ.రేవం త్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆ విఘ్నే శ్వరుడి కృప ప్రజలందరిపైనా ఉండాలని ప్రార్థిం చారు. హైదరాబాద్ నగర చరిత్రలో గడిచిన 71 సంవత్సరాలుగా ఎన్ని ఇబ్బందులు, కష్టాలొచ్చినా దేశంలోనే అత్యంత ప్రతిష్టాత్మకంగా ఖైరతాబాద్ బడా గణేష్ ఉత్సవాలను జరుపుతున్నారని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నిర్వాహకులను అభి నందించారు. ఇలాంటి కార్యక్రమాలను ఒకసారి చేయడమే కష్టమవుతున్న ఈ కాలంలో ఎన్ని ఉప ద్రవాలొచ్చినా తట్టుకుని నిలబడి నిర్వహిస్తున్న ఖైర తాబాద్ గణపతికి పోటీ లేదన్నారు. హైదరాబాద్‌లో 1లక్షా 40వేల విగ్రహాలను ప్రతిష్టించుకుని ఉత్స వాలను అత్యంత వైభవంగా జరుపుకుంటున్నామని చెప్పారు.దేశంలో ఎక్కడా లేని విధంగా గణేష్ మండపాలకు ఉచిత విద్యుత్‌ను అందిస్తున్నామని చెప్పారు. భక్తుల మనోభావాలను గౌరవించే విధం గా నగరంలో పోలీసు, మున్సిపల్, రెవెన్యూ, విద్యు త్, ఇతర శాఖలు తోడ్పాటును అందిస్తున్నాయని చెప్పారు. అన్ని మతాలను గౌరవిస్తూ హైదరాబాద్ నగరం మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తోం దన్నారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుం డా ట్యాంక్‌బండ్‌తో పాటు ఇతర ప్రాంతాల్లో ప్రభు త్వం ఏర్పాట్లు చేసిందని, ప్రజలంతా భక్తి శ్రద్ధలతో నిమజ్జనం పూర్తి చేసుకోవాలని పిలుపునిచ్చారు.

# నవ సమాజం నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకం

## - ముఖ్య అతిథి ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ, కలెక్టర్ బాదావత్ సంతోష్



**అచ్చంపేట నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఆర్ భరత్ సెప్టెంబర్ 05**

అచ్చంపేట పట్టణంలో ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఐటీడీఏ మననూర్ అదేవిధంగా ప్లేన్ ఏరియా గిరిజన సంక్షేమ శాఖ వారు ఏర్పాటుచేసిన సమావేశంలో పాల్గొన్న.అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ గిరిజన సంక్షేమ శాఖలో 100% రిజల్ట్ వచ్చిన ఆశ్రమ పాఠశాల లా ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించిన శాసనసభ్యులు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ..

అచ్చంపేట పట్టణంలో పటేల్ ఫంక్షన్ హాల్ లో ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్, ఐటీడీఏ పిఓ రోహిత్ గోపిడి డిటిడిఓ ఫిరంగి తో కలిసి కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.సందర్భంగా ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ మాట్లాడుతూ సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమైనది. రెండవ రాష్ట్రపతి మొదటి ఉప రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణ జన్మదిన సందర్భంగా భారతదేశంలో దేశమంతటా సెప్టెంబర్ ఐదున ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించడం జరుగుతుందని ఈ సందర్భంగా ఉపాధ్యాయ వృత్తిలో ఉంటూ దేశంలోనే ఉన్నంత స్థానాలను ఎదిగి దేశ చరిత్రలోనే ఒక మలుపురాయిగా గుర్తింపు పొందిన వ్యక్తి అని తెలియజేశారు. అదేవిధంగా గిరిజన సంక్షేమ శాఖలో చదివే ప్రతి విద్యార్థులకు వారికి కావలసిన వసతులను ఏర్పాటు చేయడానికి నా వంతుగా కృషి చేస్తానని తెలియజేయడం జరిగింది అదేవిధంగా నాగర్కర్నూల్ జిల్లాల్లో ఉన్నటువంటి ప్రతి ఆశ్రమ పాఠశాలలో మరియు హాస్టల్స్ కళాశాల వసతి గృహాల్లో నీటి శుద్ధీకరణ మిషన్లను స్వచ్ఛంద సంస్థ ద్వారా ఏర్పాటు చేయడం జరిగిందని. తెలియజేశారు అదేవిధంగా ఇంకా ఏమైనా సమస్యలు ఉన్న తమ దృష్టికి తెస్తే దానిని పరిష్కరించే విధంగా కృషి చేస్తానని తెలియజేయడం జరిగినది. దానితోపాటు ఉపాధ్యాయులు కూడా విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ ఉంచాలని ప్రైవేటు పాఠశాలకు దీటుగా విద్యార్థులలో నైపుణ్యత పెంచే విధంగా కృషి చేయాలన్నారు. ఒక విద్యార్థి ఉన్నత స్థానాలకు ఎదగాలంటే దానికి మొదటగా తల్లితండ్రులు వారి పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ ఉంచాలని దానితోపాటు రెండవ స్థానంలో ఉపాధ్యాయులు ఉండాలని దానితోపాటు విద్యార్థులకు కూడా ఒక నీకిచ్చితమైన శ్రద్ధ ఉండాలని దానితోపాటు విద్యార్థి ఉండే పరిస ప్రాంతాలు కూడా వారికి సహకరించే విధంగా ఉండాలని తెలియజేయడం జరిగినది తెలంగాణ ప్రభుత్వం విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంలో కృత నిశ్చయంతో ఉంది, అందుకోసమే ప్రజా ప్రభుత్వము విద్యార్థులకు నాణ్యత మైన భోజనం అందించే విధంగా మిస్ చార్జీలను పెంచడం జరిగింది. దానితోపాటు ప్రభుత్వ పాఠశాలలో మరియు హాస్టల్లో ఆశ్రమ పాఠశాలలో గురుకులాలలో చదువుతున్న విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యార్థులకు ఎప్పుడు లేని వారికి కావలసిన వసతులు అనగా ట్రంకు బాక్సులు పెట్టెలు దుప్పట్లు, బట్టలు, పుస్తకాలు నోటుబుక్కులు అన్ని సమకూర్చడము జరుగుతుందని తెలియజేశారు.






అదేవిదంగా ఉపాధ్యాయుల సమస్యలు ఎప్పటికప్పుడు ప్రజా ప్రభుత్వం పరిష్కరిస్తుంది. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా విద్యాశాఖను తన వద్ద ఉంచుకొని విద్యా వ్యవస్థను బలోపేతం చేస్తున్నరు గురువులను సత్కరించడం అంటే తమను తామే సత్కరించుకోవడం , విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు తరగతి గదుల నిర్మాణం, అదనపు గదులు, పాఠ్యపుస్తకాలు అందించటంతో పాటు నాణ్యమైన భోజనం అందజేస్తున్నాం... ఉపాధ్యాయులుగా ఎన్నికైన వారందరూ కూడా విద్యార్థులలో విజ్ఞానాన్ని పెంపొందించడంలో ఉపాధ్యాయులు నిరంతరం కృషి చేస్తున్నారు, అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలలో నిరుపేద కుటుంబాల పిల్లలు మాత్రమే చదువుతున్నారు కావున విద్యార్థిపై ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ ఉంచడం ద్వారా వారు ఉన్నంత స్థాయికి చేరుకుంటారని విద్యార్థి దశలో వారికి క్రమశిక్షణ మరియు వారి ప్రవర్తన పై ప్రత్యేక దృష్టి పెట్టి క్రమశిక్షణంగా ఉండే విధంగా వారికి ముందు నేర్పాలని చెప్పడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ పి ఓ రోహిత్ గోపిడి నాగర్ కర్నూల్ డిటిడిఓ ఫిరంగి ఏ టి డి ఓ యాదమ్మ ఏ సి ఎం ఓ తిరుపతయ్య జిహెచ్ఎంలు శంకర్, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఉపాధ్యా యులు, మహిళలు ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# అన్న ప్రసాద వితరణలో పాల్గొన్న ఎస్ఐ రంజిత్‌రెడ్డి



**నేటి ఫోకస్ న్యూస్ కౌడిపల్లి, సెప్టెంబర్ 5.**

కౌడిపల్లి మండల కేంద్రంలోని కొట్టాల గ్రామంలో ఏర్పాటుచేసిన గణనాథుని మండపం వద్ద శుక్రవారం రోజు అన్న సంతర్పణ చేపట్టడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కౌడిపల్లి సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ రంజిత్ రెడ్డిని ఆహ్వానిస్తూ శాలువతో సన్మానం చేయడం జరిగింది కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు

నేటి ఫోకస్ న్యూస్
శనివారం 06, సెప్టెంబర్ 2025

# ఇందిరమ్మ రాజ్యంలో సొంత ఇంటి కల సాకారం

### -ఆనందం వ్యక్తం చేసిన లబ్ధిదారులు

### -లబ్ధిదారులతో వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి మాట ముచ్చట



**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**

పది సంవత్సరాల నుంచి సొంత ఇంటి నిర్మాణం కోసం కళ్ళు కాయలు కాసేలా ఎదురుచూసిన, డబల్ బెడ్ రూమ్ ఇల్లు ఇప్పించాలని, నాయకుల చుట్టూ అధికారుల చుట్టూ సంవత్సరాల పైబడి తిరిగిన ఫలితం లేదని నేడు ఇందిరమ్మ రాజ్యంలో తమ సొంత ఇంటి కల నెరవేరిందని ఇందిరమ్మ లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేశారు. శుక్రవారం పెబ్బేరు మండలం మాలపల్లి గ్రామా ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులైన వెంకటమ్మ, నీలమ్మల తో శాసనసభ్యులు మేఘారెడ్డి కాసేపు ముచ్చటించారు. తమ సొంత ఇంటి కల నెరవేర్చినందుకు ఎమ్మెల్యే కు కాంగ్రెస్ ప్రభుత్వానికి వారు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మంగంపల్లికి నేడు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి రాక

**పెద్దమందడి నేటి ఫోకస్ న్యూస్:**



రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నేడు పెద్దమందడి మండలం మంగంపల్లి గ్రామానికి రానున్నట్లు ఎమ్మెల్యే మేఘారెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎమ్మెల్యే తన స్వగ్రామమైన మంగంపల్లిలో ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకున్న లబ్ధిదారుల గృహప్రవేశానికి మంత్రి శ్రీనివాసరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై గృహప్రవేశం చేయనున్నట్లు ఆయన తెలిపారు. లబ్ధిదారులకు ఎమ్మెల్యే మేఘారెడ్డి సమకూర్చిన నూతన పట్టు వస్త్రాలను మంత్రి చేత ఇప్పించనున్నారు.



# డా.సర్వేపల్లి రాధాకృష్ణన్ జీవితమును ఉపాధ్యాయులు ఆదర్శంగా తీసుకోవాలి

### -పలుస శంకర్ గౌడ్. జిల్లా అధ్యక్షులు సాహితీ కళా వేదిక

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**



డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జీవితమును ఉపాధ్యాయులు ఆదర్శంగా తీసుకోవాలని వనపర్తి జిల్లా సాహితీ కళావేదిక అధ్యక్షులు పి శంకర్ గౌడ్ అన్నారు. డా.సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినాన్ని పురస్కరించుకొని స్థానిక రేడియంట్ హై స్కూల్ లో జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ఉత్తమ ప్రధానోపాధ్యాయ అవార్డ్ గ్రహీత పలుస శంకర్ గౌడ్ హాజరయ్యారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తికి వన్నెతెచ్చిన మహనీయుడు,విద్యావేత్త, తత్త్వవేత్త,మేధావి డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ అన్నారు.రాష్ట్రపతిగా దేశానికి ఆయన ఎనలేని సేవ చేశారని కొనియాడారు.నేటి తరం ఆయనను స్ఫూర్తిగా తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని శంకర్ గౌడ్ అన్నారు.పాఠశాలలో పనిచేస్తున్న దాదాపు 25మంది ఉపాధ్యాయులను పాఠశాల డైరెక్టర్ దేశి రాములు యాదవ్ శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో షఫీ, రాజేంద్రచారి, మునిస్వామి, రమేష్,మద్దిలేటి,కృష్ణవేణి, నిఖిత, సుశ్రత తదితరులు పాల్గొన్నారు.

# మిలాద్ -ఉన్ - నబీ వేడుకల్లో ఎమ్మెల్యే మేఘారెడ్డి




**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**

మహమ్మద్ ప్రవక్త జన్మదినం సందర్భంగా జరుపుకునే మిలాద్- ఉన్ - నబీ వేడుకల్లో వనపర్తి పట్టణం గాంధీ చౌక్ లో గల మహమ్మదీయ మజీదులో ఏర్పాటు చేసిన వేడుకల్లో ఎమ్మెల్యే మేఘా రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మత పెద్దలు మిలాద్ - ఉన్ - నబీ ప్రత్యేకతను వివరించారు. మహమ్మద్ ప్రవక్త 1500 జయంతినే తో గొప్పగా జరుపుకుంటామని వారు పేర్కొన్నారు. కార్యక్రమం లో వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్,
వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చీర్ల చందర్, వనపర్తి జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు




వాకిటి ఆదిత్య, సమన్వయకర్త లక్కాకుల సతీష్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ పాకనటి కృష్ణయ్య వనపర్తి మార్కెట్ డైరెక్టర్ లతీఫ్, ముస్లిం నాయకులు రఫిక్, మన్సూర్ , ఇర్ఫాన్, అస్లాం మత పెద్దలు పాల్గొన్నారు.

# శుభకార్యాలలో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**





శుక్రవారం వనపర్తి నియోజకవర్గంలో జరిగిన శుభకార్యాలలో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు. వనపర్తి పట్టణం 30వ వార్డుకు చెందిన బిఆర్ఎస్ యువ నాయకులు కావాలి రాకేష్ నాయుడు మేనకోడలు నామకరణ ఉత్సవం శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఆర్ జి గార్డెన్ లో, గణపురం మండల కేంద్రంలోని బాదం సరోజా దేవి ఫంక్షన్ హాల్ లో పోలిశెట్టి ప్రతాప్ ఆహ్వానం మేరకు వారి భవ మోహన్ కుమార్తెల పుట్టుచీర కార్యక్రమాలలో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు.. ఈ కార్యక్రమాలలో వారి వెంట కుటుంబ సభ్యులు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# గల్లీ గణనాథుని దర్శించుకున్న గ్రంథాలయ సంస్థ చైర్పర్సన్ సుహాసిని రెడ్డి

**నేటి ఫోకస్ న్యూస్ కౌడిపల్లి కృష్ణ. సెప్టెంబర్ 5.**

కౌడిపల్లి మండల కేంద్రంలో ఆరుద్ర యూత్ గణేష్ నిమజ్జన కార్యక్రమంలో పాల్గొన్న గౌరవ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్ పర్సన్ చిలుముల సుహాసిని రెడ్డి . మండల కేంద్రంలో గణేష్ నిమర్జన కార్యక్రమంలో కురుమ లక్ష్మణ్, కౌడ శ్రీనివాస్ గుప్తా ఆహ్వానం మేరకు గణేష్ నిమర్జనం కార్యక్రమంలో పాల్గొని కొబ్బరికాయ కొట్టారు. ఆ గణనాథుడి ఆశీస్సులు అందరికీ ఉండాలని ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని భగవంతుని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో కౌడిపల్లి మండల మాజీ సర్పంచ్ చిలుముల వెంకటేశ్వర్ రెడ్డి సొసైటీ వైస్ చైర్మన్ చిన్నంరెడ్డి శేకయ్య, కూర్మ లక్ష్మణ్, కౌడ శ్రీనివాస్ గుప్తా , మల్లేశం కిషోర్ గౌడ్, పాల్గొన్నారు

